## గిరిజన విద్యా సంస్థల్లో నెలవారిగా మెడికల్ క్యాంపులు

# నిర్వహించాలి

- గిరిజన విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించండి
- 1000 కిలోమీటర్లు సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహించి సమస్యలు గుర్తించాం..
- పూర్తి స్థాయి అధ్యయనంతో వారంలోగా బుక్ లెట్ రూపంలో అందజేస్తాం
- రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం
- భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ కు వినతి

2

keratam.in

కెరటం

(సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

బుధవారం, 23 ఆగష్టు 2023 08

## అభివృద్ధికి మద్దతుగానే

# బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు
- వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- గులాబీ కండువా ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్



**శామ్, ఆగష్టు22(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధికి మద్దతుగానే బిఆర్ఎస్‌లో భారీ చేరికలు జరుగుతున్నాయని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అశ్వాపురం మండలంలోని పలు గ్రామపంచాయతీలు చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నదని ఆ పథకాలే బిఆర్ఎస్ ను మూడోసారి గెలిపిస్తాయని అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నట్లు తెలిపారు. అందుకే దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు 2014 ముందు తెలంగాణ ప్రాంతంలో ఆకలి చావులు ఉండేవని నేడు సీఎం కేసీఆర్ గారి పాలనలో ప్రజలు మూడు పూటలా కడుపు నింపుకుంటున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా



ఎగరవేసేందుకు కంకణ బద్దులు కావాలన్నారు. బిఆర్ఎస్ లో కొత్త పాత ఏమి ఉండదని పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ గారి పాలన అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల వారు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో సాగి విస్తరణం పెరిగి ప్రస్తుతం దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక సీఎం కేసీఆర్ గారి పాలనలో రైతులు ఆనందంగా వ్యవసాయం చేసుకుంటున్నారని చెప్పారు.

పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చాలావరకు పూర్తి చేసుకోవడం జరిగింది అని మిగతావి కూడా త్వరలోనే పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు.



2

## గుండె వ్యాధుల విషయంలో

# ఇక నో టెన్షన్

- 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవం
- నేను పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఇక్కడ వైద్య సేవలు..
- గుండె వ్యాధుల విషయంలో ఇక మహానగరాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదు
- ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవికాంత్ అత్తులూరి



3

## గూడెం కోర్టులో హెల్త్ కార్డుల పంపిణీ

## గుండె వ్యాధుల విషయంలో

# ఇక నో టెన్షన్

### ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు

- 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవం
- నేను పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఇక్కడ వైద్య సేవలు..
- 2007 నుంచి రెండు వారాలకు ఒక సారి కొత్తగూడెం వస్తున్నా..
- గుండె వ్యాధుల విషయంలో ఇక మహానగరాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదు
- ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవికాంత్ అత్తులూరి

**శామ్, ఆగష్టు22(కెరటం ప్రతినిధి)**

గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైద్యం నిమిత్తం హైదరాబాద్, చైన్నై, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్‌గా సేవలు అందిస్తూ.. ఎంతో మంది కొత్తగూడెం ప్రాంతానికి చెందిన వారికి సైతం వైద్య సదుపాయాలు అందించడం జరిగిందని, 2007 నుంచి రెండు వారాలకు ఒక రోజు కొత్తగూడెం ప్రాంత వాసులకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య







సదుపాయాలు అందించడం జరుగుతుందని యశోదా ఆస్పత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవికాంత్ అత్తులూరి తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని లేపాక్షి హోటల్ నందు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికాంత్ అత్తులూరి మాట్లాడుతూ.. తన తండ్రి అత్తులూరి వెంకటేశ్వరరావు కొత్తగూడెం జిల్లా వాసులకు ఎంతో మందికి వైద్య సేవలు అందించారని. తాను కూడా ఈ ప్రాంత వాసిగా తాను పుట్టిన గడ్డకు తన వంతు సేవ చేయాలన్న సంకల్పంతో 2007 నుంచి గుండె సంబంధిత వ్యాధులకు క్రమం తప్పకుండా రెండు వారాలకు ఒక సారి వచ్చి చికిత్స అందిస్తున్నానని తెలిపారు.

దీని ఫలితంగా గుండె వ్యాధి ఉందన్న అనుమానంతో, కొన్ని పరీక్షల్లో వచ్చిన చిన్న చిన్న మార్పుల మూలంగా ప్రధాన నగరాలకు వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకోవాలనుకుని వృథాగా రూ.లక్షల్లో ఖర్చు చేసుకుంటున్న వారికి తమను సంప్రదించడం మూలంగా హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలకు వెళ్లకుండానే అత్యంత ఆధునిక పద్దతులతో పాటు సుదీర్ఘ అనుభవంతో వారికి చికిత్స అందించడం జరిగిందన్నారు. గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, కరోనరీ యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్దతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంప్లెక్స్ యాంజియోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ, రోటాబ్లేషన్, ఇంట్రావెస్క్యూలార్ లితోట్రిప్సి వంటి పద్దతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి, లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి. పేస్ మేకర్, ఏఐసిడి ఇంప్లాంట్స్, సిఆర్‌టి-డి ఇంప్లాంట్స్‌తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు. రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంత వాసులు ఈ వైద్య సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్‌మెంట్‌తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్‌లు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ నయం కాని గుండె వ్యాధులకు సోమాజీగూడలోని యశోదా హాస్పటల్‌లో మరింత టెక్నాలజీని ఉపయోగించి ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ప్రాంత వాసులకు ఈ ప్రాంత వాసిగా అతి తక్కువ ఖర్చుతో గుండె వ్యాధులకు చికిత్స అందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

---

## గిరిజన విద్యా సంస్థల్లో నెలవారిగా

# మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

- గిరిజన విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించండి
- 1000 కిలోమీటర్లు సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహించి సమస్యలు గుర్తించాం..
- పూర్తి స్థాయి అధ్యయనంతో వారంలోగా బుక్ లెట్ రూపంలో అందజేస్తాం
- రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం
- భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ కు వినతి

**శామ్, ఆగష్టు22(కెరటం ప్రతినిధి)**

గిరిజన విద్యా సంస్థల్లో నెలవారిగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 1000 కిలోమీటర్లు సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహించి సమస్యలు గుర్తించామని, పూర్తి స్థాయి అధ్యయనంతో వారంలోగా బుక్ లెట్ రూపంలో అందజేస్తామని, రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని, గిరిజన విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారించాలనీ భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్ పీఓతో మాట్లాడుతూ పలు సమస్యలు లేవనెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విద్యారంగ, సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని, 20 మండలాల్లో, 10 రోజుల పాటు, 1000 కిలోమీటర్లు సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహించామనీ, యాత్ర అధ్యయన బృందం గిరిజన శాఖ విద్యాసంస్థల్లో ఈ కాలంలో గుర్తించిన సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తున్నామనీ తెలిపారు. పూర్తి స్థాయి



అధ్యయనం చేసిన అంశాలతో వారంలోగా మీకు బుక్ లెట్ రూపంలో అందజేస్తామనీ, తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అంశాలపై మీకు మెమొరాండం అందజేస్తున్నామన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలనీ, వర్షాకాలం అయినందున గిరిజన విద్యా సంస్థల్లో నెలవారిగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలనీ, పూర్తి కాలం ఏఎన్ఎంల నియామకం చేపట్టాలనీ, గిరిజన విద్యా సంస్థల్లో మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్స్ 50 శాతానికి పైగా విద్యాసంస్థల్లో పనిచేయడం లేదనీ, తక్షణమే రిపేర్లు చేయించాలనీ, టెండర్ ప్రకారం నిత్యవసర వస్తువులను సరఫరా చేయని టెండర్ దారుల టెండర్లు రద్దు చేయాలనీ, జీసీసీలో అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించాలనీ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలతో పనులు చేయిస్తున్న హెచ్ఎం, వార్డెన్ లపై చర్యలు తీసుకోవాలనీ, ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ విద్యను అందించాలనీ, అవసరమైన కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలనీ, గిరిజన విద్యా సంస్థల్లో పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలనీ, వంట సిబ్బంది వేతనాలను సకాలంలో అందించాలనీ, గిరిజన విద్యా సంస్థల్లో మెనూ ప్రకారం రెగ్యులర్గా భోజనం అందించేలా చూడాలనీ, స్పోర్ట్స్ పాఠశాలల్లో మెనూ ప్రకారం మటన్ అందించాలనీ కోరారు. పీఓ సానుకూలంగా స్పందించి ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో రవీంద్ర, కార్తీక్ పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆసరా

# టిఎస్‌యూటిఎఫ్ సంక్షేమ నిధి



శామ్, ఆగష్టు22(కెరటం ప్రతినిధి)

అకస్మాత్తుగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవటానికి టిఎస్ యుటిఎఫ్ ప్రారంభించిన కుటుంబ సంక్షేమ నిధిని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఒక్కరి కోసం అందరు - అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే నినాదంతో పరస్పర సహకారం ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అద్భుతమైన పథకమని ప్రశంసించారు. జులై 1 నుండి కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభమైందని, ఇప్పటికే ఆరువేలమంది సభ్యులుగా చేరారని, ప్రతి సభ్యుడు 100 రూపాయల చొప్పున లెక్కించి మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి పది హేను రోజులలోపే ఆర్థిక సహాయం అందజేస్తా రన్నారు. ఆగస్ట్ 12న గుండెపోటుతో హటాత్తుగా మరణించిన దమ్మపేట మండలం ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఇసంపల్లి కొండయ్య సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెంలో సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య భార్య రమణమ్మకు టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అందజే శారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి కిషోర్ సింగ్ అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, సంక్షేమ నిధి కార్యదర్శి రాజశేఖరరెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు వి.వరలక్ష్మి, కోశాధికారి ఎస్.వెంకటే శ్వర్లు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం.వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముందుగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుండె జబ్బుతో ఉపాధ్యాయుల మర ణాలు అధికమయ్యాయని, మానసిక శ్రమ, పని వత్తిడి కారణం కావచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యం పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, నియామకం ప్రక్రియ పూర్తయ్యేవరకు విద్యా వాలంటీర్లను నియమిం చాలని, పారిశుధ్య నిర్వహణ కోసం అన్ని పాఠశాలల్లో సర్వీసు పర్సన్స్ ను నియమించాలని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య మాట్లాడుతూ ట్రెజరీల్లో ఆమోదంపొంది ఇ కుబేర్‌లో 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సీ కమిటీని నియమించి జులై 1 నుండి మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుటుంబ సంక్షేమ నిధి చైర్మన్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, 2004 సెప్టెంబర్ కు ముందే నోటిఫికేషన్ విడుదల చేసి 1.09.2004 తర్వాత నియామకమైన ఉపాధ్యా యులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలు చేయాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు.






## గూడెం కోర్టులో హెల్త్ కార్డుల పంపిణీ

### పంపిణీ చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్

శామ్, ఆగష్టు22(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ చేతుల మీదుగా మేడ్ సేవ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమ నిధికి కేటాయిం చిన 100 కోట్ల రూపాయలపై వస్తున్న బ్యాంకు వడ్డీ నుండే న్యాయవాదుల కుటుం బానికి రెండు లక్షల రూపాయల విలువగల హెల్త్ కార్డులకు తెలంగాణ న్యాయ వాదులు ట్రస్టు ప్రీమియం చెల్లించిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో హెల్త్ ఇన్సూరెన్స్ ని పది లక్షల రూపాయలకు పెంచాలని బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, మహిళా ప్రతినిధి ఏ.మనోరమ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఐసీ3 ఇనిస్టిట్యూట్ బెనిఫిట్ కాన్సర్ట్

# 'కాన్సర్ట్ ఇన్ ది డార్క్'

హైదరాబాద్, ఆగష్టు22(కెరటం ప్రతినిధి)

విద్యార్థుల ఆత్మహత్యలు ప్రమాదకర స్థాయిలో ఉన్నందున, దీనిపై అవగాహన పెంచేందుకు 'కాన్సర్ట్ ఇన్ ది డార్క్' అనే సంగీత కచేరి ఈనెల 24వ తేదీన ఐసీ3 ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని హెచ్ఐసీసీలో నిర్వహించనున్నారు. ఐసీ3 ఇనిస్టిట్యూట్ ప్రపంచంలో ఉన్న ఉన్నత పాఠశాలలకు గైడెన్స్, ట్రైనింగ్ అందించే స్వచ్ఛంద ఆధారిత సంస్థ. సంగీత మేధావి, పియానో విద్వాంసుడు కలైమామణి డాక్టర్ అనిల్ శ్రీనివాసన్, ప్రఖ్యాత బాసిస్ట్ నవీన్ నేపియర్, పెర్కషన్ వాద్యకారుడు కృష్ణ కిషోర్, అవార్డు విన్నర్, గాయకుడు సాయి విఘ్నేష్('వరాహ రూపం' ఫేమ్) అందరూ కళ్లకు గంతలు కట్టుకుని ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారు కూడా కళ్లకు గంతలు కట్టుకుంటారు. సంగీతం దృష్టి సరిహద్దులను అధిగమించడానికి, వారి ఆత్మలను గాఢంగా తాకడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఈ ఈవెంట్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. వ్యక్తిగతంగానూ, వర్చువల్ రూపంలోనూ హాజరుకావచ్చు. భారతదేశంలోని ప్రసిద్ధ సంగీత కళాకారుల్లో కలైమామణి డాక్టర్ అనిల్ శ్రీనివాసన్ ఒకరు. ఇప్పుడు ప్రసిద్ధి చెందిన 'కాన్సర్ట్ ఇన్ ది డార్క్' వెనుక ఉన్నది ఆయనే. అయనకు తమిళనాడు రాష్ట్రం అత్యున్నత పౌర పురస్కారం 'కలైమామణి' సంగీత నాటక అకాడమీ యువ పురస్కారం 2010లో అందించింది. హైదరాబాద్‌లో అనేక ప్రదర్శనలు ఇచ్చిన ఆయన హైదరాబాద్ కళారంగానికి కొత్తేమీ కాదు. ఆసక్తి గలవారు https://in.bookmyshow.com/events/ concert-in-the-dark/ET00361850లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు.